భక్తిశ్రద్ధలతో రంజాన్

ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు

రంజాన్ పండుగను గురువారం ఆనందోత్సాహాల నడుమ ముస్లింలు జరుపుకున్నారు. ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలు, మసీదుల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కుల మతాలకు అతీతంగా బంధువులు, స్నేహితులను ఇళ్లకు పిలిచి సేమియా అందజేశారు. ఈ మేరకు పలు చోట్ల ప్రజాప్రతినిధులు, నాయకులు వేడుకలకు హాజరయ్యారు.

– సాక్షి నెట్‌వర్క్



ముస్లింలతో పాటు ప్రార్థన చేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య



కొత్తగూడెంలో ప్రార్థన చేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని, ముస్లింలు





ఇల్లెందురూరల్: ఆజాద్‌నగర్ ఈద్గాలో ..

ఇల్లెందు: ఈద్గాలో ప్రార్థన చేస్తున్న ముస్లింలు..





కొత్తగూడెం టౌన్: బోడిగుట్ట వద్ద ఈద్గాలో..



సింగరేణి(కొత్తగూడెం): రామవరంలో ఈద్గాలో..



శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కూనంనేని



సుజాతనగర్‌లో..



చుంచుపల్లి: పెనగడపలో ..



పాల్వంచ: వడ్డుగూడెంలో..



జూలూరుపాడు: విందులో పాల్గొన్న నాయకులు



పాల్వంచరూరల్: కిన్నెరసానిలో..



టేకులపల్లిలో..

క్లుప్తంగా

గ్రంథాలయ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపనలో పాల్గొన్న నాయకులు

ఇల్లెందురూరల్: విప్లవోద్యమంలో సుదీర్ఘ కాలంపాటు సేవలందించి అమరులైన గండి యాదగిరి, ఎల్లన్నల స్మారకార్థం మండలంలోని మాణిక్యారం గ్రామంలో విప్లవ సాహిత్య గ్రంథాలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, మాస్‌లైన్ నేతలు రాయల చంద్రశేఖర్, చంద్ర అరుణ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రంథాలయం నిర్మాణానికి దాతలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు నాయిని రాజు, ఆవుల కిరణ్, పూనెం కుమార్, శ్రీరాంకోటయ్య, సావిత్రి, బుర్ర వెంకన్న, అజయ్, ఈసం శంకర్ పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి



జెండా ఆవిష్కరిస్తున్న ముత్యాల విశ్వనాథం

పాల్వంచ: దేశవ్యాప్తంగా రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షుడు ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీఆర్ భవన్ నందు రైతుసంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించే విధంగా పాలకులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కోడి నాగేశ్వరరావు, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, బండి నాగేశ్వర రావు, అన్నారపు వెంకటేశ్వర్లు, కాంతయ్య, సతీశ్, సత్యనారాయణ, ధన్‌సింగ్, ప్రభాకర్, రామకృష్ణ, నాగేశ్వరరావు, రామారావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలో పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని, కంపెనీ సర్క్యులర్లు కార్మికుని సమస్త విషయాలు వెబ్ సైట్‌లో పెట్టాలని కోరుతూ గురువారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో సంస్థ డైరెక్టర్ పా ఎన్వీకే శ్రీనివాస్‌కు సీఐటీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సంస్థ విడుదల చేసిన నోటిఫికేషన్‌కు సంబంధించిన పరీక్షల సమయంలో హాల్‌టికెట్‌తో పాటు కాకుండా కనీసం నెలరోజుల ముందే సిలబస్‌ను ఇవ్వాలని, పరీక్ష పేపర్ ఇంగ్లిష్ భాషతో పాటు తెలుగులో కూడ పేపర్‌ను తయారుచేయాలని విజ్ఞప్తి చేశారు. బ్రోకర్ వ్యవస్థలో నిరుద్యోగులు వారి బారిన పడకుండా తగిన విధంగా అవగాహన నిర్వహించాలని కోరారు. స్పందించిన డైరెక్టర్ పా గతంలో పరీక్షల్లో అవకతవకలు జరుగకుండా పకడ్బందీగా చర్యలు చేపడుతామన్నారు.

అంబేడ్కర్‌ను అవమానించిన వారిని శిక్షించాలి



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

సుజాతనగర్: మండలకేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహంపై కుట్రపూరిత ఆలోచనలు చేస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని కోరుతూ అంబేడ్కర్ వాది వేల్పుల భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై బురద చల్లడం, గేట్ తాళాలు పగలగొట్టడం, విగ్రహానికి ముసుగు వేయాలంటూ అధికారులను ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడటం తగదన్నారు. ఎంబీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కురిమిల శంకర్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్ నాయక్, మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మోదుగు జోగారావు, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి సనపా కోటేశ్వరరావు, నాయకులు కొమరం బుచ్చయ్య, పూసపాటి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముగిసిన ఉగాది సంబురాలు



నాటకంలోని ఓ సన్నివేశం

పాల్వంచ: పట్టణంలోని వేణుగోపాల్ థియేటర్ ప్రాంగణంలో పాల్వంచ కళా పరిషత్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉగాది సంబురాలు గురువారం రాత్రి ముగిశాయి. చివరి రోజు ఎస్‌కె.మున్నా బృందం నాధస్వర వాయిద్యం, జి.శ్యాం మాస్టర్ శిష్య బృందం భరత నాట్యం, జానపద నృత్యాలు, ఎడ్లపల్లి శ్రీనివాస్ బృందం శ్రీ మహావిష్ణువు పానుపు సేవ నృత్య రూపకం, వరంగల్ జానపద కళాకారుల బృందం పల్లె కళల నృత్య రూపకం, పౌరాణిక రంగ స్థల సన్నివేషాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ బిక్కసాని సుధాకర్ మాట్లాడుతూ కళలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ప్రతి ఏటా ఉగాది సంబురాలు జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మంతపురి రాజుగౌడ్, వి.కొండలరావు, నామా బుచ్చయ్య, జి.రమేశ్, టి.లింగమూర్తి, ఇంటూరి రవి, ముగిది శ్రీనివాస్, ఎన్‌పి.నాయుడు, కత్తి శ్రీనివాస్, సాంబశివరావు, డాక్టర్ సూర్యదేవర రామ్మోహన రావు, కొత్త వెంకటేశ్వరరావు, రావి మోహన్‌రావు, ఎన్‌పి.నాయుడు, పి.సందీప్, ముక్కంటేశ్వరరావు పాల్గొన్నారు.

'పైలా' ఆశయసాధనకు కృషి



ఇల్లెందు: నివాళులర్పిస్తున్న నాయకులు



ఇల్లెందురూరల్: కొల్లాపురంలో..

ఇల్లెందు: విప్లవోద్యమ నిర్మాణంలో పోరాడిన సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి పైలా వాసుదేవరావు ఆశయసాధనకు కృషి చేయలని ఎన్డీ చంద్రన్న వర్గం జిల్లా నాయకులు బి. రాంసింగ్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలో పైలా వాసుదేవ రావు వర్ధంతి సభలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కొల్లాపురంలో ఎన్డీ ఎస్‌వీ వర్గం నేత సీతారామయ్య, మోకాళ్ల రమేష్, ఉపేందర్, రాజన్న, సమ్మయ్య, రాందాస్ తదితరులు నివాళులర్పించారు. ఎన్డీ వైకే గ్రూపు నేతలు మధు, తుపాకుల నాగేశ్వరరావు తదితరులు నివాళులర్పించారు.

ఇల్లెందురూరల్: వీరోచిత శ్రీకాకుళ సాయుధ పోరాట నిర్మాత పైలా వాసుదేవరావు రూపొందించిన ప్రతిఘటన పోరాట సిద్ధాంతం నేటికీ మార్గదర్శకంగా ఉందని న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు జె.సీతారామయ్య, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ రమేష్ అన్నారు. మండలంలోని కొల్లాపురం గ్రామంలో పైలా వాసుదేవరావు వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావూరి ఉపేందర్, సుగుణ, రాంచందర్, కలమ్మ, శిరోమణి, భద్రయ్య, వెంకటేశ్వర్లు, రమణ పాల్గొన్నారు.

నివాళి..

జూలూరుపాడు: మండలంలోని కొత్తూరు గ్రామ పంచాయతీ పెద్దహరిజనవాడకు చెందిన ఏఐటీయూసీ నాయకుడు గార్లపాటి పెద్ద లాలు గురువారం మృతి చెందగా పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పార్టీ నాయకులు గార్లపాటి వీరభద్రం, పత్తిపాటి మహేష్, ఎస్‌కె.బుడేన్, నిమ్మటూరి లచ్చయ్య, గార్లపాటి శివక్రిష్ణ, నరసింహారావు, స్థానికులు తదితరులు ఉన్నారు.

మండే ఎండలో చల్లగా..

- పుచ్చకాయలు, కొబ్బరిబోండాలకు భలే డిమాండ్



అమ్మకానికి సిద్ధంగా ఉన్న పుచ్చకాయలు

సుజాతనగర్: మండే ఎండలకు చల్ల ధనం కోసం ప్రజలు వెంపర్లాడుతున్నారు. వేసవి కాలంలో ఎండలు భగ్గుమంటున్నాయి. బయటకు వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారు. భానుడి ప్రతాపం నుంచి తట్టుకునేందుకు ప్రజలు మార్కెట్లో పుచ్చకాయలు, కొబ్బరి బోండాలు తీసుకుంటున్నారు. పుచ్చకాయ అధిక నీటి శాతం కలిగి ఉంది. వేసవిలో శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఎండ తీవ్రత పెరగడంతో పుచ్చకాయలు తింటే శరీరానికి చల్లదనంతో పాటు, వివిధ రకాల పోషకాలు నీరు అందే అవకాశం ఉండడంతో జనం ఎక్కువగా పుచ్చకాయలను కొనుగోలు చేస్తున్నారు. అలాగే కొబ్బరి నీళ్లలో అమూల్యమైన పోషకాలు ఉంటాయి. దప్పిక తీర్చడంలో కొబ్బరి నీళ్లకు మించిన పానీయం లేదంటే అతిశయోక్తి కాదు. డీ హైడ్రేషన్ వల్ల కలిగే నష్టాన్ని నివారిస్తుంది. కొబ్బరి నీటిని లీటర్ లెక్కన వ్యాపారస్తులు అమ్ముతున్నారు.. ఎండలు ఎక్కువ కావడంతో మార్కెట్లో మట్టి కుండలకు సైతం గిరాకీ పెరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యులు బి.రమేష్ మాట్లాడుతూ.. అత్యవసర మనుకుంటేనే ప్రజలు బయటకు వెళ్లాలన్నారు. కాటన్ దుస్తులు ధరించాలని వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చల్లని పదార్థాలు, నీళ్లు, కొబ్బరి బొండాల వంటివి ఎక్కువ తీసుకోవాలి. మసాలలతో కూడిన భోజనం వంటివి తినకూడదన్నారు.

పార్టీ అభివృద్ధికి కమిటీలు



నియామక పత్రాలు అందజేస్తున్న రంగాకిరణ్

చుంచుపల్లి: బీజేపీ జిల్లా కార్యాలయంలో గురువారం కొత్తగూడెం పట్టణాధ్యక్షుడు గొడుగు శ్రీధర్ అధ్యక్షతన కొత్తగూడెం పట్టణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కె.వి. రంగాకిరణ్ పట్టణ కమిటీ విస్తరణలో భాగంగా కొత్తగా ఎంపికైన సభ్యులకు నియామకపత్రాలు అందించారు. అనంతరం రంగా కిరణ్ మాట్లాడుతూ... నూతనంగా పార్టీ బాధ్యతలు తీసుకున్న సభ్యులు సమాజ సేవతో పాటు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆదిమూల రాములు, విద్యాసాగర్,పిల్లి వేణు, దుర్గాప్రసాద్, అన్నపూర్ణ, సతీష్, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

అభివృద్ధే అజెండాగా ప్రజల ముందుకు..



మాట్లాడుతున్న వినోద్‌రావు

చుంచుపల్లి: ఖమ్మం సర్వతోముఖాభివృద్ధే అజెండాగా పార్లమెంట్ ఎన్నికల బరిలో భారతీయ జనతా పార్టీ తరపున ప్రజల ముందుకు వస్తున్నానని, ఇందుకు చైతన్యవంతమైన కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించాలని ఖమ్మం పార్లమెంటు బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కోరారు. గురువారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన పార్టీ చేరికల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశంలో మూడోసారి నరేంద్ర మోదీ ప్రభంజనం రాబోతుందని, దేశంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు మోదీ అని ఆయన ఆధ్వర్యంలో కేంద్రంలో బీజేపీ మరొకసారి అధికారంలోకి రావడం తధ్యమన్నారు. బీజేపీ ప్రభుత్వం తోటే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, ఇది ప్రజలందరికీ తెలిసిన విషయమేనన్నారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను పారిశ్రామికంగా మరింతగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కొత్తగూడెం ప్రాంతంలో జీవికే మనోహర్‌కు ప్రత్యేకమైన ఆదరాభిమానాలు ఉన్నాయని ఆయన పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, రోజు రోజుకు ప్రజల ఆదరణ కోల్పోతుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసినంత మాత్రాన ప్రజలకు ఒరిగేది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి. మనోహర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, పవనం మధుసూదన్‌రెడ్డి, ఖమ్మం పార్లమెంటు ప్రబారి శ్రీకాంత్, జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్, మాజీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు నరేంద్రబాబు, జీవీకే మనోహర్, ఎడ్లపల్లి శ్రీనివాస్, చింతలచెరువు శ్రీనివాస్, రాయుడు నాగేశ్వరరావు, సీతారాం నాయక్, పైడిపల్లి రవీందర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పూలే జీవితం భావితరాలకు ఆదర్శం



సింగరేణి(కొత్తగూడెం): నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ సీతాలక్ష్మి, తదితరులు



ఇల్లెందులో..



కొత్తగూడెంఅర్బన్: ప్రకృతి ఆశ్రమంలో ..

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెం జిల్లా కోర్టు హాల్‌లో గురువారం జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ పూలమాల వేసి నివాలర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... జ్యోతిరావుపూలే జీవితం భావితరాలకు ఆదర్శమన్నారు. ఉపాధ్యక్షులు తోట మల్లేశ్వరావు, ఎంఎస్.ఆర్ రవిచంద్ర, క్రీడల కార్యదర్శి దూదిపాల రవికుమార్, జి.రామచంద్రారెడ్డి, గాజుల రామ్మూర్తి, పి.నాగేశ్వరరావు, కొదుమూరి సత్యనారాయణ, ఎర్రపాటి కృష్ణ, ఎన్.గురుమూర్తి, పాండురంగ విఠల్, డి.రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఇల్లెందు: స్థానిక సీపీఎం కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కార్యదర్శి నబీ, శంకర్, కృష్ణ, నర్సయ్య, మోహన్‌రావు, పద్మ పాల్గొన్నారు.

పాల్వంచ: సమాజంలో బడుగు, బలహీన, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని బీసీ అసోసియేషన్ జెన్‌కో అధ్యక్షుడు కొమరవెల్లి రవీందర్ అన్నారు. బీసీ అసోసియేషన్ హాల్‌లో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లింగం వినోద్ బాబా, రాంబాబు, అనిల్‌కుమార్, సత్యనారాయణ, మహేందర్, నాగేశ్వరరావు, నరేందర్, సతీశ్, రమణ, అరుణ్, వీరస్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కేటీపీఎస్ 5,6 దశల కర్మాగారంలో ఇన్‌చార్జ్ సీఈ వి.వెంకటేశ్వర్లు నివాళులర్పించారు. ఎస్ఈలు టి.సత్యనారాయణ, రాందాస్, మంజా, డీవైసీసీఏ జార్జ్, ఎస్‌పీఎఫ్ ఆర్ఐ రత్నారావు, వెల్ఫేర్ ఆఫీసర్ రాధకృష్ణ, వివిధ సంఘాల నాయకులు ఉన్నారు. పూలే చిత్రటానికి బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సింధూ తపస్వీ, బూర్గుల సురేశ్, సాయిబాబా, సుభానీ, మణికంఠ పాల్గొన్నారు. బీఎస్పీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝర్రా కామేశ్ నివాళులర్పించారు. మల్లిఖార్జున్‌రావు ఉన్నారు.

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 6వ, వార్డ్‌లో గల మాదిగ సంక్షేమ సంఘం భవనంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొత్తగూడెంఅర్బన్: తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ కాలేజీ హాస్టల్‌లో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్, హాస్టల్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. కొత్తగూడెం రైటర్‌బస్తీలోని ప్రకృతి ఆశ్రమంలో పూలేకు నివాళులర్పించారు. బామ్ సెఫ్ రాష్ట్ర కేడర్ సుగుణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి యర్రా కామేష్, సింగరేణి ఏజీయం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నవోదయ కాంప్లెక్స్ వద్ద పూలే చిత్రపటానికి పార్టీ జిల్లా నాయకుడు, పీఏసీఎస్ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్‌రావు, వేల్పుల నరసింహారావు, ధరావత్ రాంబాబు, నర్వనేని పుల్లారావు, యల్లంకి పుల్లయ్య, నాగేశ్వరరావు, పోతురాజు నాగరాజు, మర్రి నరసింహారావు, సిరిపురపు కృష్ణయ్య, కిరణ్‌కుమార్, మాడుగుల నాగరాజు, గోలి సెల్వరాజ్, లక్ష్మీ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు. జేపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ హాస్టల్‌లో పూలే చిత్రపటానికి జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వ్యవస్థాపకులు ఇడుపుల రాజు, సభ్యులు ప్రవీణ్, కానిస్టేబుల్ కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా జూలూరుపాడు ఎస్సీ హాస్టల్‌లో పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ మండల కార్యదర్శి బానోత్ ధర్మా, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు మోదుగు రామక్రిష్ణ, గోపాల్‌రావు, బుడిపూడి ప్రభాకర్, ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.



జూలూరుపాడు: నివాళులర్పిస్తున్న సీఐ ఇంద్రసేనా రెడ్డి



పాల్వంచ: బీసీ అసోసియేషన్ హాల్‌లో..



కేటీపీఎస్ 5,6 దశల కర్మాగారంలో..